సూర్య దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 26 | జూలై | 2024 | పేజీలు : 8



చిన్న బోయినపల్లి 163 జాతీయ రహదారిపై

## భారీ వృక్షం కూలి ఒకరు మృతి



2 లో



# తెలంగాణ బడ్జెట్

- వ్యవసాయం, అనుబంధ రంగాలకు- రూ. 72,659
- హార్టికల్చర్ - రూ. 737
- పశుసంవర్ధక శాఖ - రూ. 19,080
- మహాలక్ష్మి ఉచిత రవాణా - రూ. 723
- గృహజ్యోతి - రూ. 2,418
- ప్రజాపంపిణీ వ్యవస్థ - రూ. 3,836
- పంచాయతీ రాజ్ - రూ. 29,816
- మహిళా శక్తి క్యాంటిన్ - రూ. 50
- రైతన్నలకు 500 బోనస్
- ఇంటి నిర్మాణానికి 5 లక్షల సాయం

### 6 గ్యారంటీల అమలకు భారీగా కేటాయింపు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 25: తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. బడ్జెట్లో ఏ పథకానికి... ఏ శాఖకు ఎంత నిధులు కేటా యించారనే వివరాలను బడ్జెట్ ప్రసంగంలో వివరించారు. రైతులకు క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వనున్నట్లు మంత్రి ప్రకటించారు.



## పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్ సునీత

రిజిస్ట్రార్ పై పలు ఆరోపణలు

లంచం ఇవ్వడం ఇష్టం లేకనే పట్టించాము బాధితులు శ్రీనివాస్ ,శ్రీకాంత్

2 లో

## ఎన్కౌంటర్లో మావోయిస్టు మృతి

303 ఎస్ఎల్ఆర్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

కాల్పుల మోతలతో ఉలిక్కిపడ్డ సరిహద్దు గ్రామాలు

పోలీస్ ఎన్కౌంటర్లో మావోయిస్టు మృతిని ధ్రువీకరించిన ఖమ్మం ఎస్పీ కార్యాలయం



ములుగు, సూర్యప్రతినిధి జులై 25 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా తాడ్వాయి గుండాల సరిహద్దులోని దామెరతోగు అడవుల్లో గురువారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతి చెందాడు. ములుగు జిల్లా తాడువాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల సరిహద్దు గ్రామాలు గురువారం ఉదయం జరిగిన కాల్పుల మోతలతో దద్దరిల్లాయి. ఈ కాల్పుల్లో ములుగు జిల్లా బుద్ధారం గ్రామానికి చెందిన నల్లమూరు అశోక్ అలియాస్ విజేందర్ మృతి చెందాడు. ఖమ్మం ఎస్పీ కార్యాల యంలో ఈ మేరకు ఎన్కౌంటర్ జరిగిన విషయాన్ని ధ్రువీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మావోయిస్టు పార్టీ కమిటీకి చెందిన బద్రు, లచ్చన్నలతో పాటు దాదాపు 15 మంది నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులు ఆయుధాలతో అక్రమంగా, ప్రజాస్వామ్యంగా మిగతా 2లో..

# పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

పరకాల జులై 25 మేజర్ న్యూస్: పరకాల పట్టణం లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో గురువారం ఏసీబీ అధికారులు దాడులు చేసి 80 వేల లంచం తీసుకుంటుండగా ప్రైవేట్ డాక్యుమెంటరీ రైటర్ తో పాటు సబ్ రిజిస్ట్రార్ సునీతలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ ఏసిపి సాంబయ్య తెలిపారు . ఏసీబీ అధికారుల కథనం ప్రకారం పరకాల పట్టణ విలీన గ్రామమైన మాదారం( సీతారాంపురం) శివారు సర్వేనెంబర్ 481 (సి )9 గంటల ఇంటి స్థలాన్ని రాజేశ్వరరావు సాంబ లక్ష్మి దంపతులు వారి కుమారులకు వారసత్వపుగా రెండు సమ భాగాలుగా పంపకం చేసేందుకు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయాలని అడగగా సబ్ రిజిస్టర్ సునీత మొదటగా రిజిస్ట్రేషన్ భూమిని స్లాట్ గా బుక్ చేసుకొని రండి అని చెప్పడంతో అందుకు ఇంటి స్థలాన్ని నాలుగు భాగాలుగా విభజించి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయాలని అందుకు ఒక్కొక్క భాగానికి 20,000 అవుతుందని మొత్తంగా 80 వేల తో పాటు అదనపు ఖర్చువుతుందంటూ తెలిపారు .తప్పని పరిస్థితుల్లో బాధితులు సబ్ రిజిస్టర్ చెప్పిన మాటలకి అంగీకరించి ఓకే అంటూ ఈనెల 22న హనుమకొండ జిల్లాలోని ఏసిబి కార్యాలయ అధికారులకు ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదు మేరకు పరకాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేస్తున్న సమయంలో ప్రైవేట్ డాక్యుమెంటరీ రైటర్ బోట్ల నరేష్ ను కలవాలని సబ్ రిజిస్టర్ సునీత తెలుపగా వెంటనే ప్రైవేట్ డాక్యుమెంటరీ రైటర్ నరేష్ దగ్గరికి వెళ్లి అడగగా 80 వేలు ఇస్తేనే రిజిస్ట్రేషన్ కచ్చితంగా అవుతుందంటూ నిక్కచ్చితంగ చెప్పడంతో అందుకు ఒప్పుకొని బాధితులు 80 వేల రూపాయలను ఇచ్చి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు బాధితులు వరుసలో నిలబడి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. వేచి చూస్తున్న ఏసీబీ అధికారులు డాక్యుమెంటరీ రైటర్ బోట్ల నరేష్ ను అదుపులోనికి తీసుకొని డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. నరేష్ ను ఏసీబీ అధికారులు ప్రశ్నించగా సబ్ రిజిస్టర్ డబ్బులు తీసుకోమని చెప్పడంతో తీసుకున్నానని అధికారులకు తెలపడంతో ఏసీబీ అధికారులు సబ్ రిజిస్టర్ పై విచారణ నిర్వహించి నిజ నిజాలు వెలికి తీయడం జరిగింది. అదేవిధంగా వారిని అదుపులోకి తీసుకొని వారి నుండి నుండి 80 వేల




రూపాయలను స్వాధీన పరచుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు .శుక్రవారం ఏసీబీ కోర్టులో సబ్ రిజిస్టర్ సునీతతో పాటు ప్రైవేట్ డాక్యుమెంటరీ రైటర్ బోట్ల నరేష్ ను హాజరుపరచనున్నట్లు తెలుపుతూ లంచం తీసుకునే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని అందుకు టోల్ ఫ్రీ నెంబర్ కు 10 64 సమాచారం ఇవ్వాలని ఏసీబీ ఏసిపి అధికారి సాంబయ్య తెలిపారు . కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు శ్యామ్ ,రాజు ,తదితరులు పాల్గొన్నారు....

**లంచం ఇవ్వడం ఇష్టం లేకనే పట్టించాం**

**బాధితులు లడే శ్రీనివాస్, శ్రీకాంత్**

తల్లిదండ్రుల నుండి వారసత్వంగా సంక్రమించే ఆస్తిని రెండు సమభాగాలుగా పంపిణీ చేసేందుకు సబ్ రిజిస్టర్ కార్యానికి వెళ్లి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయాలని అడగగా నిక్కచ్చితంగా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ చార్జి కంటే అదనంగా 80000/- చెల్లించాలని తెలుపగా లంచం ఇవ్వడం ఇష్టం లేకనే పట్టించాం. అని బాధితులు తెలిపారు.





## చిన్న బోయినపల్లి 163 జాతీయ రహదారి వద్ద భారీ వృక్షం కూలి ఒకరు మృతి



ఏటూరు నాగరం జులై 25 మేజర్ న్యూస్ సూర్య : ఏటుర్ నాగారం చిన్నపోయిన పల్లి మధ్యలో 163వ జాతీయ రహదారిపై కూలిన భారీ వృక్షం . రహదారిపై చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన జాంగిర్ చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా భారీ వృక్షం తన మీద పడడంతో ఆక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటచేసుకుంది. సమాచారం అందుకున్న ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు.. జెసిబి సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షమును తొలగించారు. ప్రధాన రహదారిపై నిలిచిపోయాయి ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. ఎస్సై తాజుద్దీన్ తన సిబ్బందితో దగ్గరుండి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## ఎన్కౌంటర్లో మావోయిస్టు మృతి

మొదటి పేజీ తరువాయి..

దామెరతోగు, గుండాల, కరకగూడెం, తాడ్వాయి, సమీప అటవీ ప్రాంతాల్లో సంచరిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ వ్యాపారస్తులను, రైతులను, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ చందాలు ఇవ్వాలని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అటవీ ప్రాంతంలో సంయుక్తంగా గాలింపులు చేపట్టినట్టు తెలిపారు. ఈ గాలింపులో భాగంగా గురువారం ఉదయం 10 గంటల సమయంలో దామెరతోగు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న పోలీసు బలగాలపై అకస్మాత్తుగా నిషేధిత మావోయిస్టులు మారణాయుధాలతో కాల్పులు ప్రారంభించారని, పోలీసు బలగాలు మావోయిస్టులను లొంగిపొమ్మని హెచ్చరించినప్పటికీ వారు లెక్కచేయకుండా పోలీసు వారిని చంపాలన ఉద్దేశంతో కాల్పులు జరుపుతుండగా తప్పనిసరి పరిస్థితుల్లో మావోయిస్టులను నివారించడానికి తిరిగి వారిపై పోలీసులు ఎదురు కాల్పులు జరిగినట్టు ఎస్పీ ప్రకటనలో తెలిపారు. కాల్పులు అనంతరం ఆ ప్రాంతాన్ని తనిఖీ చేయగా ఆలీ గ్రౌండ్ ఆలీవ్ గ్రీన్ దుస్తులు ధరించిన 20 సంవత్సరాల యువకుడి మృతదేహం తో పాటు 303, ఎస్ఎల్ఆర్ ఆయుధాలు, మందు గుండు సామాగ్రి విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న నిషేధిత మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేస్తున్నామని ఈ సందర్భంగా ఎస్పీ ప్రకటించారు. కాగా గత కొంతకాలంగా స్తబ్దతగా ఉన్న తాడ్వాయి గుండాల అటవీ ప్రాంతాలు ఈ ఎన్కౌంటర్ తో ఒక్కసారిగా భయంతో హడలెత్తిపోతున్నారు. గత కొంతకాలంగా ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా ప్రశాంతత చెదిరిపోయినట్టు అయింది.

## కళా ఉత్సవ సాంస్కృతిక పోటీలు



చిట్యాల, జులై 25 మేజర్ న్యూస్: మండలంలోని జడలపేట ఉన్నత పాఠశాల లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా శిక్షా సప్తహ కార్యక్రమం లో భాగంగా పాఠశాలలో కళా ఉత్సవ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంస్కృతి బోనాలు నృత్యాలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, లక్ష్మి, పావని, లావణ్య, రఘుపతి, రజిత, లింగయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు

**సీఐ బండారి కుమార్**

వెంకటాపురం నూగూరు జులై 25 సూర్య మేజర్ న్యూస్: మావోయిస్టులు తలపెట్టిన వారోత్సవాలు నేపథ్యంలో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వెంకటాపురం మండలంలోని విజయపురి కాలనీ గ్రామ సమీపంలోని కొత్తపల్లి క్రాస్ రోడ్ వద్ద వెంకటాపురం సిఐ శ్రీ బండారి కుమార్ ఆధ్వర్యంలోవాహన తనిఖీలు చేపట్టడం జరిగిందని సిఐ బండారి కుమార్ అన్నారు వాహనాలు తనిఖీల్లో భాగంగా వచ్చిపోయే వాహనాలనుఅనుమానత వ్యక్తులను ప్రశ్నిస్తూ ప్రతి





ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు సంతల నుంచి ఎవరైనా అనుమానత సామాగ్రి తీసుకు వెళుతున్నారా అని తనిఖీలు చేయడం జరిగిందన్నారు వారితో సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అనుమానిత అపరిచిత వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందివ్వాలని వారికి తెలియజేశారు అలాగే ఎవరు కూడా మావోయిస్టు కార్యక్రమాలకు సహకరించవద్దని ఈ సందర్భంగా ఆయా తెలియజేశారు ఈ తనిఖీల్లో వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు, సివిల్ మరియు ఆలూబాక సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దామరతోగు ఎన్ కౌంటర్‌లో బుద్ధారం వాసి మృతి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం జులై 25 మేజర్ న్యూస్: గుండాల మండలం దామరతోగు అటవీ ప్రాంతంలో పోలీసులకు నక్స ల్స్‌కు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో గురువారం తెల్లవా రుజామున గణపురం మండ లం బుద్ధారం గ్రామానికి చెందిన నల్లమారి అశోక్ అలియా స్ విజేందర్ (30) మృతి చెందినట్లు పోలీసులు ప్రకటించారు. అశోక్ 2020లో మావో ఈస్ట్ పార్టీలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళాడు. మొదట్లో అశోక్ డిసిఎం డ్రైవర్ గా పనిచేసేవాడు2013లో భూపాలపల్లి సమీపంలో అశోక్ నడుపుతున్న వ్యాన్ బోల్తా పడిన సంఘటనలో ఏడుగురు మృతి చెందారు. అనంతరం కొద్దిరోజులపాటు బుద్ధారం గ్రామంలోనే పని చేసుకుంటూ ఉన్నాడు. వ్యక్తిగత కారణాలతో 2020 సంవత్సరంలో పూర్తిస్థాయి అజ్ఞాతంలోకి వెళ్లాడు. అప్పటినుండి కుటుంబ సభ్యులకు కలవలేదు గత సంవత్సరం తండ్రి వీరస్వామి మృతి చెం దినా అశోక్ రాకపోవడం తో కుటుంబ సభ్యులు అతనిపై ఆశ వదులు కున్నారు. గణపురం పోలీసులు కూడా అశోక్ నుఅజ్ఞాతం నుండి బయటికి రప్పించేందుకు వారి కుటుంబ సభ్యులతో ప్రయత్నాలు కూడా చేశారు. కానీ అశోక్ గురువారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందాడు. బుద్ధారం బీసీ కాలనీలో ఉండే అశోక్ కు వివాహం కూడా జరగలేదు. ఆయన కుటుంబ సభ్యులు ప్రస్తుతం మహమ్మద్ గౌస్ పల్లెలో ఉంటుండగా సోదరి కొయ్యూరులో ఉంటుంది. అశోక్ మృతదేహం కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు.

### తండ్రి సంవత్సరికం రోజే అశోక్ మృతి

**నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ గా గుర్తింపు**

**2020 అజ్ఞాతంలోకి వెళ్లిన అశోక్**

**గత సంవత్సరం అశోక్ తండ్రి మృతి**

**అంత్యక్రియలకు వస్తాడని ఎదురుచూసిన కుటుంబ సభ్యులు**

**నాలుగేళ్ల అనంతరం ఎన్ కౌంటర్‌లో మృతి**

**తండ్రి సంవత్సరికం రోజే అశోక్ మృతి**

**మృతదేహం కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూపు**

**ఎన్‌కౌంటర్‌ను ఖండించిన మావోయిస్టు కార్యదర్శి ఆజాద్**

**ఎన్ కౌంటర్‌కు ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలదే బాధ్యత**

**మావోయిస్టు పార్టీ ప్రకటన విడుదల**

గత సంవత్సరం అశోక్ తండ్రి వీరస్వామి అనారోగ్యంతో మృతిచెందగా గురువారం అశోక్ సోదరుడు మహమ్మద్ గౌస్ పల్లి లో సంవత్సరీకం కార్యక్రమం నిర్వహించారు. యాదృచ్ఛికంగానే పోలీస్ ఎదురుకాల్పుల్లో గురువారమే అశోక్ మృతి చెందాడు.దామరతోగు ఎన్ కౌంటర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్.ఎల్.ఏలు పూర్తి బాధ్యత వహించాలి!

### కార్యదర్శి ఆజాద్ ప్రకటన విడుదల

ఎన్ కౌంటర్ లన్ని ప్రభుత్వ హత్యలే న ని పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ఎన్ కౌంటర్లు వెంటనే ఆపివేయాల మోస్ట్ పార్టీ కార్యదర్శి ఆజాద్ గురువారం అధికారికంగా లేఖ విడుదల చేశారు.తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్





రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై మావోయిస్టు పార్టీ నిర్మూలనకై కగార్ దాడిని తీవ్రతరం చేస్తూ నిరంతరం పోలీసులతో అడవులను జల్లెడ పడుతున్నాడని. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల కాలంలో బూటకపు ఎన్ కౌంటర్ లు చేస్తూ ప్రజల కోసం పని చేస్తున్న విప్లవకారులను హ త్యలు చేస్తున్నదని తెలంగాణ లోని గుండాల మండలం, దామరతోగు అటవి ప్రాం తంలో గురవారం ఉదయం 6 గంటలకు జరిగిన ఎన్కౌం టర్‌లో ములుగు జిల్లా, బుద్ధారం గ్రామం కామ్రేడ్ నల్లమారి అశోక్ అలియాస్ విజేంధర్ (34) అమరుడయ్యాడని ఈ ఎన్కౌంటర్ ను ఖండిస్తున్నాంమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించు కుంటుందని విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులు ఈ ఎన్కౌంటర్ ను ఖండించాలని లేఖలో పేర్కొన్నారు.



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్

పత్రిక ప్రకటన, తేది: 25-07-2024.

దామరతోగు ఎన్కౌంటర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్.ఎల్.ఏలు పూర్తి బాధ్యత వహించాలి!

ఎన్కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే, పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ఎన్కౌంటర్‌లను వెంటనే ఆపివేయాలి!

ఆజాద్,
కార్యదర్శి.





## నూతన ఎస్ఐని కలిసిన ముదిరాజ్ మహాసభల నాయకులు

నెల్లికుదురు జూలై 25 మేజర్ న్యూస్(సూర్య): పోలీస్ శాఖ లో జరిగిన బదిలీలలో భాగంగా నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టినఎస్సై సిహెచ్. రమేష్ బాబునుగురువారం ముదిరాజ్ మహబూబాబాద్ మహాసభల ఇంచార్జ్ గుండా వెంకన్న,మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య మర్యాద పూర్వకంగా కలిసిశాలువా కప్పి పుష్పగుచ్ఛం అందచేసి,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ శాంతిభద్రతలకు అడ్డుకలగ కుండామా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.వారి వెంట మండల నాయకులుఆలేరు సొసైటీ అధ్యక్షులు బాదం ఉప్పలయ్య ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బాల్నె



చెన్నారావుపేట జూలై 25 (సూర్య మేజర్ న్యూస్): చిన్నారిని బిఆర్ఎస్ మండల సీని యర్ నాయకులు బాల్నె వెంకన్న, రిటైర్డ్ ఏఎస్ఐ షఫీలు ఆశీర్వదించారు. మండలంలోని అమీనా బాద్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అమ్మ సుమలత- రాజేష్ దంపతుల కూతురు వైష్ణవి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ, కుమారుడు సిద్దు పంచ కట్టు వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుండె కుమారస్వామి, అమ్మ బక్కులు- వినోద, విజేందర్, రూపురెడ్డి ప్రభాకర్ రెడ్డి, పల్లకొండ తిరుపతి, మేడి సతీష్, రమేష్, అమ్మ రవి, ఎర్ర రాజిరెడ్డి, మరాటి రవి, మేడి రాజ్ కుమార్, అన్న రమేష్, మంగళగిరి సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఉక్కు పరిశ్రమలు నెలకొల్పాలి





**అర్హులైన ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి**

**పేదలకు అండగా నిలబడాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

**సూర్ణపు సోమయ్య**

మహబూబాబాద్ టౌన్, జులై 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని 30 వార్డులోని గుండ్లకుంట కాలనీలో సిపిఎం పార్టీ 1,2,3, శాఖల సమావేశాలు శాఖ కార్యదర్శి మీసాల స్వరూప రాణి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ మానుకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సిపిఎం పార్టీ వారికి అండగా ఉండాలని, వారి సమస్యల పరిష్కారానికి మార్గం చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశాన్ని అప్పుల ఊబిలోకి తీసుకుపోతున్నారన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతూ దేశంలో నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని, దేశంలో మత ఘర్షణలు పెడుతూ హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నారని, అయోధ్యలో బిజెపి అభ్యర్థి ఓడిపోయి దళిత కాంగ్రెస్ అభ్యర్థి గెలవడమే దానికి నిదర్శనం అన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేయాలని కోరారు, అర్హులైన ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనీ కోరారు, బయ్యారంలో ఉక్కు పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

ఈనెల 29న బయ్యారంలో జరిగే శాఖ కార్యదర్శిల జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు, ఇంకా ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య, వన్ టు శాఖ కార్యదర్శులు గాడి పెళ్లి శ్యామ్, పూల సురేష్, ఆఫీస్ కార్యదర్శి మచ్చ వెంకన్న, ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి కొమ్ము శ్రీనివాసు, శాఖ కమిటీ సభ్యులు గుడ్ల బిక్షపతి, కందుకూరి జాను, చదువాల చంద్రకాంత్, పిట్టల ఉపేందర్, సూర్ణపు ముత్తయ్య, కుర్ర రవి, కందుకూరి రాంబాబు సూర్ణపు వీరభద్రం, బేతమల్ల వెంకటాద్రి, పూల ఉపేందర్, బొల్లంపల్లి సురేషు, వంకాయల చంటి, తలారి శైలజ,చేరాల రాజేశ్వరి, కందిపాటి సైదమ్మ, బజ్జూరి రాజేశ్వరి, వెంపటి తిరుపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ ప్రక్రియ
# త్వరితగతిన పూర్తిచేయాలి

### దేవాదుల ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూలై 25, మేజర్ న్యూస్: దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు, చెక్ డ్యామ్ లు, జాతీయ రహదారుల నిర్మాణాల కొరకు సేకరిస్తున్న భూ సేకరణ ప్రక్రియపై సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల, సర్వే, రహదారుల శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలుత దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులపై కలెక్టర్ సమీక్షిస్తూ ప్రస్తుత పనులు ఏ స్థాయిలో ఉన్నాయో పూర్తి వివరాలు అందించాలని, ఇంకనూ కావాల్సిన నిధులపై ప్రతిపాదనలు





అందించాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనులపై నివేదికలు అందజేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. గౌరవెల్లి కెనాల్ కింద 322 ఎకరాల భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన రహదారుల నిర్మాణ పనులు, ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ, పేమెంట్ లను ఆగస్టు 8 లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మినీ టెక్స్టైల్ పార్క్, టీఎస్ఐసీ కి సంబంధించిన భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఫైల్ లను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ జనగామ కొమురయ్య, సర్వే ఏడీ కొండల్ రెడ్డి, రెవెన్యూ, నీటిపారుదల, సర్వే శాఖల ఈఈలు, ఎస్ఈలు, డీఈలు, తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకన్న కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

పర్వతగిరి (జులై 25 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మెరుగు వెంకన్న తల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆ కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు టిఆర్ఎస్ నాయకులు జూలపల్లి దేవేందర్రావు కంటే ఏకాంతం చీదురు తిరుపతి బొట్ల భాస్కర్ మనోహర్ చీదురు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

## రుణాలు, డిపాజిట్ల పై సమీక్ష

### అధికారులతో చర్చించిన టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు




వర్దన్నపేట జూలై25(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన వరంగల్ డిసిసి బ్యాంక్ (ఎల్ పి ఎం సి)లోన్ పాలసీ మేకింగ్ కమిటీ, (డి ఎల్ ఎం ఆర్ సి) డిస్టిక్ లెవెల్ మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు లోన్ పాలసీ మార్గదర్శకాలపై,విద్య రుణాలు,దీర్ఘకాలిక రుణాలు,డిపాజిట్స్ పై రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ వేంకటేశ్వర్ రెడ్డి,డైరెక్టర్లు జగన్ మోహన్,చాపల యాదగిరి,మురళీ, డిసిఓ నాగేశ్వర రావు,సీఈఓ వజీర్ సుల్తాన్,జిఎం ఉషా శ్రీ, టి ఎస్ సి ఏ బి నోడల్ ఆఫీసర్ లత,నాబార్డ్ డి డి ఎం చంద్ర శేఖర్,బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందొద్దు

### రైతుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

### గీసుకొండ మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు



గీసుగొండ జులై 25 మేజర్ న్యూస్ (సూర్య) రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గీసుగొండ మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ సమస్యలు వస్తున్న సందర్భంగా రైతుల సమస్యలు పరిశీలిస్తున్నామని,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి ఏడిఏ అధికారి గౌస్ హైదర్ వచ్చినట్లు ఆయన తెలిపారు ఏవో కార్యాలయంలో రుణమాఫీ సమస్యలను వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక లక్ష వరకు మొదటి విడత రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, ఏదైనా సాంకేతిక కారణాలవల్ల లిస్ట్ లో పేర్లు లేకపోతే మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు.రైతుల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి వివరిస్తామని ,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారులు తెలిపారు. అనంతరం స్థానిక యూనియన్ బ్యాంకు గీసుకొండ శాఖ ను సందర్శించి బ్యాంకు మేనేజర్ విజయ్ తో రుణమాఫీ ప్రక్రియ ఎలా సాగుతుందో అడిగి తెలుసుకున్నారు.రైతులు ఏవైనా సమస్యలు ఉంటే ఏవో దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.



## సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్త వహించాలి

పర్వతగిరి (జూలై 25 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి అధ్యక్షతన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఫీల్ అసిస్టెంట్లు సమావేశం తీసుకొని వర్షాకాలంలో వచ్చు వ్యాధుల గురించి గ్రామపంచాయతీ ప్రత్యేక దృష్టి పెట్టాలని మంచినీటి సరఫరా విషయంలో జాగ్రత్తగా ఉండాలని పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు సరిగా చేసుకోవాలని గ్రామాలలో వీధి దీపాల సమస్య కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని పరిష్కరిస్తాను తెలిపారు పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఉదయమే విధులకు హాజరై ప్రభుత్వ కార్యక్రమాలు అన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఇట్టి సమావేశంలో తహసిల్దార్ వెంకటస్వామి ఎంపీడీవో మాలోతు శంకర్ ఎంపీ ఓ పాక శ్రీనివాసులు మండల నోడల్ అధికారి లింగారెడ్డి ఏపీవో సుశీల్ కుమార్ ఎస్ బి ఎం కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలి

### సీపీఐ జిల్లా అధ్యక్షులు విజయ సారధి



మహబూబాబాద్ టౌన్, జులై 25, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఐ ఆఫీసులో గురువారం విజయ సారధి పుట్టిన రోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థఆధ్వర్యంలో సిపిఐ ఆఫీసు ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనజీవిదైద వెంకన్న మాట్లాడుతూ పుట్టిన రోజు.పెళ్లి రోజు కార్యక్రమాలకు మొక్కలు నాటే కార్యక్రమన్ని ఆనవాయితీగా పెట్టుకొని రాబోయే భావితరాల కోసం బాధ్యతగా పర్యావరణా పరిరక్షణ కోసం మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భ ముగా ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దైద వెంకన్న, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్, మాగం లోకేష్, మేక వెంకటేష్, చిలువేరు వికాస్, నునావతు బాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ మురళీధర్ రాజ్ ను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



కేసముద్రం ,జూలై 25, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం నూతన ఎస్ఐ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మురళీధర్ రాజ్ ను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ సర్పంచులు గణపారపు సరిత రమేష్ ,కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్,దీపుల,మాజీ ఎంపీటీసీ చందు , నాయకులు రామ్ సింగ్ ,బుర్ర కుమార్ తదితరులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్ట్ మాతృమూర్తికి నివాళులు అర్పించిన మోకుదెబ్బ నాయకులు



ఖానాపూర్ జులై 25,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపురం మండలం అశోక నగరం గ్రామం లో ఉదయాక్షరం రిపోర్టర్, మోకుదెబ్బ డివిజన్ నాయకులు కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్ మాతృమూర్తి కీశే. కమలమ్మ దశ దిన ఖర్మ కార్యక్రమం గురువారం జరిగింది. కీశే. కమలమ్మ చిత్ర పటానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్,రడం శ్రీనివాస్ గౌడ్,బోడిగే మల్లేశం గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జునూరి నరేష్ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, కొండి రాము గౌడ్, బోడిగే నవీన్ గౌడ్, బండి రామ్ గౌడ్,అలాగే జర్నలిస్ట్ లు పోడేటి అశోక్, పిట్టల కుమార్, ఇబ్రహీం,కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుండి

# పార్టీని బలోపేతం చేయాలి

### రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి

### భాజపా నేత రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట జూలై 25 మేజర్ న్యూస్ (సూర్య): 2047 కల్లా వికసిత్ భారత్ అనే లక్ష్యానికి తగ్గట్టుగా కేంద్ర బడ్జెట్ రూపకల్పన చేశారని,నరేంద్ర మోడీ ప్రభుత్వంపేదరికం,యువత, మహిళలు,అన్నదాతలకు బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చారని వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం లో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తని కంటికి రెప్పగా కాపాడుకుంటూ ఏ కష్టం వచ్చిన ముందుంటున్నాని,నిన్న ప్రవేశ





పెట్టిన యూనియన్ బడ్జెట్ లో వ్యవసాయం,నిరుద్యోగులు,మహిళల గ్రామీణ అభివృద్ధికి బడ్జెట్లో పెద్ద పీట వేయడం హర్షనీయమన్నారు.ముఖ్యంగా యువత కోసం ఐదు పథకాలతో పీఎం ప్యాకేజీ తీసుకువచ్చారని,ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతకు కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని,విద్యా ఉపాధి కల్పన నైపుణ్య అభివృద్ధి పై ద్రుష్టి సారించిందని,దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయలు ఇందుకోసం కేటాయించింది అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , నాయకులు గడ్డం ఆంజనేయులు, రాజు , ఆముదాల రమేష్ , బూత్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మోర్చ నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీఓను సత్కరించిన పంచాయతీ కార్యదర్శులు

నెల్లికుదురు జూలై 25మేజర్ న్యూస్(సూర్య): మండలంలోతెలంగాణ పంచా యతీ సెక్రటరీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు చుక్కల ప్రవీణ్, మండల అధ్యక్షులు వేద రాజేష్ఆధ్వర్యంలోగురువారం ఎంపీడీవో కార్యాల యంలోఎంపీడీవో బాలరాజుతో కలిసి పంచాయతీ కార్యదర్శులుఎంపీ ఓ పద్మను స్వాగతించి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం ఆమె మా టా డుతూ మండలంలోని ప్రజలకుమెరుగైన సేవలుఅందిస్తామని అన్నారు .నూ తన పంచాయతీ కార్యదర్శులుబంజర గ్రామానికి ఉమేష్,మదనతుర్తి వెం కటేష్,రామన్నగూడెం అశోక్,ఎర్రబెల్లి గూడెం మురళి,వావిలాల వెంకన్న,దుర్గ భవాని తండా యాకూబ్ పాషా,మీట్య తండా అనిల్,జామ తండా శోభ లు నియమింపబడ్డట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సమర్జిత్తు,సునీత,శరత్,గణేష్,సంపత్,ఉమేష్,చందన,జానీ పాషా, కళ్యాణ్, మణిదీప్, సుంకరి మధు,అశోక్,యాకూబ్ రెడ్డి,నరేష్,తదితరులు ఉన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్

### ఇందిరా పార్కు దగ్గర జరుగుతున్న భారీ బహిరంగ సభలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేలాదిమంది తరలి రావాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి అజయ్ సారధి రెడ్డి, రేషపల్లి నవీన్

మహబూబాబాద్ టౌన్, జులై 25, మేజర్ న్యూస్ (సూర్య): భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) కార్మిక సంఘాల సంయుక్త సమావేశం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్ అధ్యక్షతన జరగగా. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి అజయ్ సారధి రెడ్డి, రేషపల్లి నవీన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో కార్మికులను ఇబ్బందులు పెట్టిందన్నారు, నాడు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మికుల హక్కులను హరించింది అన్నారు. సాధారణంగా మరణిస్తే 5 లక్షలు, పనిచేస్తూ మరణిస్తే 10 లక్షలు వరకు ప్రభుత్వాలు పెంచాలని, ప్రసూతి సాధారణ ప్రమాదాలకు 50 వేల డబ్బులు పెంచాలని



కోరుతూ శుక్రవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఇందిరా పార్కు దగ్గర జరుగుతున్న భారీ బహిరంగ సభలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేలాదిమంది హైదరాబాదుకు తరలి వెళ్లి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకొని హెల్త్ కార్డులు మంజూరు చేసి ప్రమాద బీమా పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జానీ, కూరాకుల పాల్, పాష, బోడ రవి, గుళగట్టు శ్రీనివాస్, బొమ్మెర సురేష్ రాములు బొమ్మెర మధు కనకరాజు, చారి పెరుగు కుమార్ వెలుగు శ్రావణ్ మేక వీరన్న ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



చెన్నారావుపేట జూలై 25 (సూర్య మేజర్ న్యూస్): దాతలు అందించిన డబ్బులను చెన్నారావుపేట గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణుడు ఎడ్ల రమేష్ కుటుంబానికి గురువారం ఆర్థిక సహాయంగా అందించారు. గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గ్రామస్తులు, అతనితోపాటు పరిచయం ఉన్న వారంతా రమేష్ మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి అతని కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రమేష్ కుటుంబానికి అండగా నిలవాలంటూ వాట్సప్ గ్రూపు ద్వారా సమాచారం ఇవ్వడంతో ఎంతోమంది స్పందించి ముందుకు వచ్చారు. వారంతా ఇచ్చిన ఆర్థిక సహాయం డబ్బులు రూ.66 వేల 500లను రమేష్ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల డైరెక్టర్ మాచర్ల ఎల్ల గౌడ్, ఎడ్ల మల్లయ్య, ఎడ్ల కుమార్, భూక్య శ్రీనివాస్, నాంపల్లి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకి కూలిన గుడిసె



కన్నాయిగూడెం, జులై 25(మేజర్ న్యూస్ సూర్య ): గత వారం పది రోజులుగా ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి కన్నాయిగూడెం మండలంజూౌ భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలతో జనజీవనం అతలాకుతలం అవుతుంది. కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొల్లె సమ్మయ్య పూరి గుడిసె భారీ వర్షాలకి గురువారం రోజున కూలిపోవడం జరిగింది.వృద్యాప్యంలో ఉన్న తన గుడిసె కూలిపోవడంతో ఉండటానికి చోటు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మండల, జిల్లా అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం అందించాలని పత్రికా ప్రకటనలో అధికారులను వేడుకున్నారు.



## వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

### ఎంపీడీవో ఎల్.భాస్కర్

గణపురం జులై 25 మేజర్ న్యూస్ సూర్య: వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. గురువారం ఆయన బుద్ధారం గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వంగపెల్లి వాని చెరువు రోడ్డు కి వేప మొక్కలను నాటారు. రోడ్డు కిరువైపులా చెట్లను నాటి వాటికి ముళ్ళకంచెలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని, సిగ్రిగేషన్ షెడ్లను ఆయన సందర్శించారు. తడి చెత్త నుండి సేంద్రియ ఎరువును తయారు చేయాలని ఆయన పొడి చెత్తను ప్లాస్టిక్ వ్యర్థాలను అమ్మి గ్రామపంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చాలని చెప్పారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్ , టెక్నికల్ అసిస్టెంట్ శ్రవణ్,ఫీల్ అసిస్టెంట్ సారంగం తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట డిప్యూటీ తహసిల్దార్‌గా రజిని

చెన్నారావుపేట జూలై 25 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట డిప్యూటీ తహసిల్దార్ గా రజిని గురువారం తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈమె భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసి బదిలీ పై చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ వరంగల్ సివిల్ సప్లయ్ డిటి గా బదిలీపై వెళ్లారు.

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని

## పిఆర్టీయూ ధ్యేయం

### - కీసర రమేష్ రెడ్డి

### పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు



మరిపెడ,జూలై 25,మేజర్ న్యూస్(సూర్య):ఉపాధ్యాయల సమస్యల పరిష్కారమే పిఆర్టీయూ ధ్యేయమని పిఆర్టీయూ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అన్నారు.2024 సంవత్సర పిఆర్టీయూ సభ్యత్వ వారోత్సవాలను పురస్కరించుకొని సభ్యత్వ నమోదును మరిపెడ మండలంలోని మరిపెడ, గుండెపుడి,తానంచర్ల ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం,భాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం,బదిలీలు నిర్వహణ సానుకూలంగా జరగడానికి పిఆర్టీయూ సంఘం అవిశ్రాంతంగా కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, సంఘ బాధ్యులు దోమల లింగయ్య,ఆర్.యాకయ్య,గుగులోత్.వెంకన్న, గుర్రం. వెంకన్న ఆర్ .బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## కురవి మండల కేంద్రంలోని బస్టాండ్ సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతిబసు

కురవి జూలై 23 మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల కేంద్రము లోని బస్టాండ్ సమస్యలను పరిష్కరించాలని ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతి బసు సారథ్యంలో కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ... కురవి మండల కేంద్రంలోని బస్టాండు బురుదమయం కావడంతో బస్సులు రాక ప్రయాణికులు,కాలేజి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు.అధికారులు నిర్లక్ష్యం వహించకుండాసమస్యలనుపరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు కార్తీక్, వినయ్, ప్రవీణ్, రవీందర్, అనిల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంకు బడ్జెట్లో నిధులు కేటాయింపు పెంచాలి

జఫర్ గడ్, జూలై 25 మేజర్ న్యూస్(సూర్య): 2024– 25 సంవత్సరానికి పార్లమెంటులో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా మోసం చేసే విధంగా ఉందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబట్టేందుకు పూనుకుందని రైతు వ్యతిరేకంగా ఉన్న బడ్జెట్ను సవరించాలని వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మండలంలోని సాగరం గ్రామంలో గురువారం తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు పిన్నింటి సాంబయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ బడ్జెట్లో వ్యవసాయ రంగం, ఎరువులు సబ్సిడీ, ఫసల్ బీమా, ఉపాధి హామీ పథకం నిధులు తగ్గించడం దారుణం అన్నారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చనందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదని అన్నారు. పైగా ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకుందని, 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి ప్రకటించారని కానీ, స్వామినాథ్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని, కొనుగోలుకు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు కూడా సిద్ధం కావడం లేదన్నారు. రుణమాఫీ ప్రస్తావన తీసుకురాలేదని, సహకార రంగాన్ని కూడా బడా కార్పొరేట్ల కట్టబెట్టేందుకు పూనుకుందని. ఆహార సబ్సిడీ గానే, వడ్డీ మావి పథకానికి గాని, వ్యవసాయ పరిశోధనలకు గాని, పెరిగిన బడ్జెట్ కు అనుగుణంగా కూడా నిధులు




పెంచలేదన్నారు. వడ్డీ మాఫీ పథకానికి 2022– 23 సంవత్సరంలో 23 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు 22,600 కోట్లు మాత్రమే కేటాయించిందని, పంటలు బీమా పథకంలో కూడా నిధుల కొరత పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని కూడా కంపెనీల కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు తెలంగాణ నుంచి ఎన్నికైన ఎనిమిది మంది బిజెపి పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పిన్నింటి సమ్మయ్య , నల్లబెట్ల బెట్ల కుమారు, పార్టీ మండల కమిటీ సభ్యులుపెరబోయిన నాగరాజు, కత్తుల ఐలయ్య, కాడబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి





### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూలై 25 మేజర్ న్యూస్ సూర్య: తరగతి గదుల్లో విద్యార్థుల భవితవ్యం రూపుదిద్దుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం రేగొండ మండలంలో పర్యటించిన కలెక్టర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన కిచెన్ షెడ్ నిర్మాణం, బాలికల మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి త్వరిత గతిన పూర్తిచేయాలని ఆదేశించారు.6వ తరగతి విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు వేసి సమాదానాలు రాబట్టారు. వంట గదిని పరిశీలించి వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న జూనియర్ కళాశాల భవన నిర్మాణం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నత స్థితికి తీసుకురాగలదని కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని సూచించారు. విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు, ఈగలు వ్యాప్తి జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వ్యాధులు ప్రబలితే తక్షణమే వైద్యాధికారుల దృష్టికి తేవాలని, విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు.అనంతరం ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఫార్మసి, ల్యాబ్, లేబర్ రూమ్, క్యాజువలిటిని పరిశీలించి ఆసుపత్రి లో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈవో రాజేందర్, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, డాక్టర్ హిమబిందు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తీరని అన్యాయం

### బీసీ సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు

### తాటిపాముల వెంకట్రాములు



హనుమకొండ, జూలై 25, మేజర్ న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. 2 లక్షల 91 వేల 159 కోట్ల రాష్ట్ర బడ్జెట్లో 52 శాతానికి పైగా ఉన్న బీసీల సంక్షేమానికి అభివృద్ధికి 9 వేల 200 వందల కోట్లు మాత్రమే కేటాయించడం బీసీలను నిరాశకు గురి చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి 25 వేల కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీని విస్మరించడమేంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం బీసీలను వంచించినదనే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. చేనేత,గీత, మత్స్య ,విశ్వకర్మ, నాయి బ్రాహ్మణ, కుమ్మరి, రజక ,గొర్రెల పెంపకం దారుల మొదలైన చేతి కులవృత్తుల వారిని కూడా బడ్జెట్ కేటాయింపుల్లో నిర్లక్ష్యం చేశారన్నారు. సామాజిక పెన్షన్లు నాలుగు వేలు , వికలాంగులకు ఆరు వేలు ఎప్పటినుండి అమలు జరుపుతారో తెలుపలేదన్నారు. చేనేత ,గీత వృత్తిదారులకు ఇస్తున్నట్లుగా మిగతా చేతివృత్తుల వారందరికీ 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామన్న వాగ్దానం, ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పినదేమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి బీసీ సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలని, చేతి వృత్తుల వారందరికీ పనులు కలిపించేందుకు వారి సంక్షేమానికి, అభివృద్ధికి తగిన విధంగా నిధులు కేటాయించాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శాంతిభద్రత పరిరక్షణలో అలసత్వం వద్దు

### పరిశోధనలో ఉన్న కేసులు సత్వరం పరిష్కరించాలి

### నేర సమీక్షలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 25 మేజర్ న్యూస్: శాంతి భద్రతల పరిక్షణలో అలసత్వం వద్దని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐ లతో ఎస్పి నేర సమీక్షా సమావేశం నిర్వహించి, వివిధ పోలీసు స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసుల పురోగతిని అడిగి తెలుసుకుని, సత్వర కేసుల చేధనకు మార్గనిర్దేశం చేశారు.అనంతరం ఎస్పి మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. నేర చేధన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని ఎస్పి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వేగంగా సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల



విక్రయాలతో పాటు రవాణా, అమ్మకాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎస్పి కిరణ్ ఖరే గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

